నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!



ఆఖరి పేషెంట్‌ని పంపించాక, రిలాక్సింగ్‌గా సీట్‌లో వెనక్కు-వాలాడు డాక్టర్ వంశీకృష్ణ. రిస్ట్‌వాచ్ వైపు చూసుకుంటే పది గంటలు కావస్తోంది.

సాయంత్రం నుంచి పేషెంట్స్ సమస్యలు వినడం, వారికి ట్రీట్‌మెంట్ ఇచ్చి పంపడంతో శారీరకంగా అలసిపోవడమేకాదు, బుర్రకూడా వేడెక్కి-పోయి ఉంది. తలనొప్పిలా అనిపించింది.

అతడు కుడిచేత్తో గట్టిగా నుదురుమీద రాపాడించాడు. ఆ తర్వాత తల విదిలించి ఛెయిర్‌లో నుండి పైకి లేచాడు. ఒక్కసారి ఇన్‌పేషెంట్స్‌ను చూసేస్తే చాలు ఇంటికి వెళ్ళిపోవచ్చు. ఇంటికి వెళ్ళిపోతే మాలతి తలకు జండుబామ్ రాసి, ఒక టాబ్లెట్ ఇస్తే ఈ తలనొప్పి తగ్గిపోతుంది.

వంశీకృష్ణ కన్సల్టింగ్ రూమ్‌లో నుండి బయటకు నడుస్తుంటే అప్పటివరకూ దూరంగా నిలబడి వున్న రజని అతడి వెనకే నడిచింది.

# నగ్న సత్యం

## - కోలపల్లి ఈశ్వర్

అతడు ఇన్‌పేషెంట్స్‌ను చూసి, కన్సల్టింగ్ రూమ్‌కి వచ్చేసరికి అప్పుడే ఫోన్‌మ్రోగింది. రిసీవర్ చేతిలోనికి తీసుకుని ''హలో'' అన్నాడు. అవతలి వైపు మాలతి!

''ఏమండీ సూపరింటెండెంట్ నన్ను నైట్ డ్యూటీ చెయ్యమంటున్నారు. నేను అర్జెంటుగా వెళ్ళాల్సి వచ్చింది. డైనింగ్ టేబుల్‌మీద అన్నీ సర్దాను. ఈ రోజుకు మీరే పెట్టుకుతినాలి. పని మనిషి కూడా వెళ్లిపోయింది..''


వంట్లోని శక్తి మొత్తం ఆవిరయిపోయినట్టు, అతడు నీరసంగా కుర్చీలో కూలబడిపోయాడు. అతి కష్టం మీద గొంతు పెగుల్చుకుని ''ఇట్సాల్ రైట్'' అన్నాడు. అవతలివైపు ఫోన్ కట్ అయింది.

కొద్ది నిముషాల క్రితం వరకూ యింటికి త్వరగా వెళ్ళాలన్న ఆతృత తనలో ఉండేది. ఇంటికెళ్ళి మాలతి చేత సపర్యలు చేయించుకోవాలనిపించేది! దీర్ఘంగా నిట్టూర్చాడు వంశీకృష్ణ. ఇప్పుడు ఇంటికెళ్ళి చేసేదేముంది? వెక్కిరించే డైనింగ్ టేబుల్, జాలిగా చూసే బెడ్... అతడికి చాలా బాధగా అనిపించింది.

కిటికీ అద్దాలలో నుండి గది అవతలివైపునకి చూస్తే ఆ చోట చీకటి అస్పష్టంగా కనిపించింది. గదిలోని వెలుతురు కూడా బయటి చీకటికి అడ్డుగా ఉంది. కిటికీ తలుపులు తెరిస్తే ఈచోట వెలుతురు ఆ చోటుకి ప్రసరించి ఆ చోటును కాంతివంతం చేస్తుంది.

తమ ఇద్దరి జీవితాల మధ్య కూడా ఇలాంటి కిటికీనే ఉండి జీవితంలోని మరో అర్ధభాగాన్ని కాంతి విహీనం చేస్తుందని అనిపించింది అతడికి. ఆ కిటికీ పేరు...ఉద్యోగం!


మాలతి అంటే తనకు చాలా ప్రేమ. తమది అరేంజ్డ్ మేరేజ్ కావచ్చు. కాని, పెళ్లయ్యాక తను ఆమెను విపరీతంగా ప్రేమించడం మొదలయింది. ఆ ప్రేమతో తను ఆమె నుండి లాలన, ఆప్యాయత....ఇదిగో ఇలాంటి అనీజీనెస్ మొదలయిన టైమ్‌లో సపర్యలూ కోరుకుంటాడు. కాని...కాని అవి తనకు దక్కుతున్నాయా?....ఉదయం నిద్ర నుండి లేచి తను తలుపు తెరవగానే ఆమె నైట్ డ్యూటి నుండి వచ్చి బడలికగా నిద్రపోతూంది. తనేమో క్లినిక్‌కి వెళ్ళిపోక తప్పదు. మధ్యాహ్నం తను ఇంటికి ఏ మూడింటికో వస్తే, అప్పుడు ఆమె తనకు భోజనం వడ్డిస్తూ ఓ అర్ధగంట మాట్లాడుతుంది. అంతే...ఓ గంట రెస్ట్ తీసుకున్నాక. తను మళ్ళీ క్లినిక్‌కి వెళ్ళిపోవాలి. ఆమె హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్‌లో నైట్ డ్యూటీకి వెళ్లిపోతుంది....ఇది ప్రతిరోజూ జరిగే తంతు కాకపోవచ్చు. కానీ



అడల్ట్స్ ఓన్లీ!

నెలలో పదిహేను, ఇరవైరోజులు ఇలాగే జరిగి తీరుతుంది.

దాంపత్య జీవితం అంటే ఇదేనా?! ఈమధ్యనే తన మదిలో ఈ ప్రశ్న ఉదయించింది. సమాధానం వెంటనే వచ్చేసింది కూడా ''కాదు...కాదు..ఒకే ఇంట్లో నివసిస్తున్నంత మాత్రాన అది దాంపత్యం కాబోదు...''




మరి తమ దాంపత్య జీవితానికి ఆటంకం కలిగించే అంశం ఏమిటా అని ఆలోచిస్తే- అది ఆమె ఉద్యోగమని అర్థమయింది. అందుకనే తను ఓ రోజు మాలతితో చెప్పాడు. ''మాలతీ! నువ్వు ఉద్యోగం మానేయకూడదూ?'' ఆమె తన వైపు విభ్రాంతిగా చూసి ''నెలకు పదివేలు వచ్చే ఉద్యోగం మానేయమంటారేమిటండీ'' అంది ఆ తర్వాత ఒకటీ రెండుసార్లు తను ఆ విషయం ప్రస్తావించినా తను ఒప్పుకోలేదు....

అవన్నీ గుర్తుకురావడంతో వంశీకృష్ణకు తలనొప్పి మరికాస్త ఎక్కువయింది. అతడు మరింత గట్టిగా నుదురు రుద్దుకుంటుంటే రజనీ అడిగింది. ''ఏమయింది డ్యాక్టర్ అలా ఉన్నారు?''

''తలనొప్పి''

''అలాగా! అయితే టాబ్లెట్ ఇవ్వనా?'' అడిగిందామె.

అతడు తలాడించాడు.

ఆమె గది దాటి వెళ్ళి అరనిముషం తర్వాత లోపలికి వచ్చింది. ''ఇదిగోండి డ్యాక్టర్ టాబ్లెట్'' ఆమె టాబ్లెట్‌తో పాటు గ్లాసుడు నీళ్ళూ అందించింది.

అతడు టాబ్లెట్ వేసుకుని నీళ్ళు తాగాడు. ఆ తర్వాత ఆమె అందించిన కాఫీ సిప్ చేస్తూ ఆమె కేసి చూసాడు.

రజనీకి పాతికేళ్ళుంటాయేమో! తెల్లని తెలుపు. ఆకర్షణీయమైన రూపం...అన్నింటి కన్నా ముఖ్యం ఆమె నవ్వు చాలా అందంగా ఉంటుంది. ఆమె నవ్వితే మగాడి నరాలు జివ్వుమంటాయి.

అతడు చప్పున చూపులు మరల్చుకున్నాడు. వెంటనే మనసులో అనుకున్నాడు కూడా ''ఛీ ఛీ! ఎన్నడూ లేనిది ఈరోజు నా మనసు ఇలా ఆలోచిస్తుందేమిటి?....''

రెండు నిముషాల తర్వాత ఆమె అతడిని ప్రశ్నించింది. ''తలనొప్పి తగ్గిందా డ్యాక్టర్?''

''లేదు'' అతడు యధాలాపంగా జవాబు చెప్పాడు.

''పోనీ జండూబామ్ తెచ్చి రబ్ చేయనా?''

అతడు నెమ్మదిగా తలాడించాడు.

ఆమె జండూబామ్ తీసుకుని అతడికి దగ్గరగా వచ్చింది. అతడి నుదుట మీద బామ్ రాసి మృదువుగా రబ్ చేయసాగింది.

చాలా సున్నితమైన చర్య. ఆమె మెత్తని వేళ్ళు నుదుటన వత్తిపెట్టి అటు నిటు కదలడంతో అదో రకమయిన హాయి కలుగుతోంది. ఉదయం నుండి పడిన శ్రమ తాలూకు అలసట ఎగిరిపోయినట్టుంది. తలనొప్పి కూడా తగ్గుతున్నట్టుంది.

ఆ క్షణం అతడికి చప్పున మాలతి గుర్తుకొచ్చింది. మాలతి...ఇది మాలతి చేయవలసిన పని కదూ? భార్యాభర్తలు దగ్గరగా ఉంటే ఒకరికొకరు ప్రేమ పూర్వకంగా చేసుకునే చిన్న చిన్న పనులివి. ఆ పనులలో స్పందన ఉంటుంది. జీవిత భాగస్వామి పట్ల ఆప్యాయత ఆ చర్యలో ప్రతిఫలిస్తుంది.

కాని...తమ బిజీ లైఫ్‌లో ఈ చిన్న స్పందనలు అనుభవించడానికి కూడా తీరికెక్కడిది?

జీవితంలో తాము కోల్పోతున్న అదృష్టమేమిటో ఇప్పుడిప్పుడే తనకు అర్థమవుతుంది. మరి మాలతికి అర్థమవుతుందో- లేదో తనకయితే తెలియదు.

ఆమె చేస్తున్న చర్యకు సంతోషంతో కన్నులు అరమోడ్పులవుతున్నాయి.

కొద్దిక్షణాలు అలా గడిచాక కన్నులు కొద్దిగా పైకెత్తి చూసాడు. ఈసారి సంతృప్తి మాత్రమే కాదు..తనువులో చిన్న ప్రకంపన..రజనీ ఎత్తయిన ఎదపొంగు తన ముఖానికి మూడంగుళాల దూరంలో ఉంది. అప్పుడు గుర్తొచ్చింది- చాలా కాలంగా దూరమయిన ఆ సుఖం. మనసులో కోరిక మొదలయ్యాక చేతులు మాత్రం ఊరుకోవు.

అతడు చప్పున ఆమె నడుము చుట్టూ చేతులు వేసాడు. మొదట ఆమె ఆసరా కోసం అలా చేసాడేమో అనుకుంది. అయితే ఆ చేతులు నడుము చుట్టూ ఆగిపోకుండా జఘన భాగం మీదకి జారి ఆచోట ఆరాటంగా కదులుతుంటే------అప్పుడర్థమయింది ఆమెకు. చప్పున అతడి నుండి దూరంగా జరిగే ప్రయత్నం చేస్తూ ''డ్యాక్టర్! ఏమిటి....ఏమిటిది?'' అంది విస్మయంగా.

వంశీకృష్ణ ఈలోకంలో ఉన్నట్టు లేడు మరోలోకంలో ఉన్నట్టున్నాడు. కన్నులు మాత్రం అరమోడ్పులయి ఆమె కేసి ఆర్తిగా చూస్తుండగా పలికాడు.

''రజనీ!...ప్లీజ్....నాకు....నాకు నువ్వుకావాలి....నీ ఒడిలో నాకు విశ్రాంతి కావాలి....ప్లీజ్....'' అతడి చేతులు ఆమె నడుమును వదిలి పెట్టలేదు. అది ఉడుంపట్టులా మారి, ఆమెను తన వైపే లాక్కుంటూ ఉన్నాయి. ఆమె ప్రతిఘటించడం ఆపకుండానే ''డ్యాక్టర్! ఈరోజు మీకేమయింది?''

''నేను కోల్పోతున్న సుఖం గుర్తొచ్చి బాధ పెరిగిపోయింది''. అతడు ఆమెను దగ్గరగా లాక్కుని నడుము వంపులో ముఖం దాచుకున్నాడు.

రజని ప్రతిఘటించడం మానేసింది. అతడి నుదుట మీద ఉన్న ఆమె చెయ్యి మెల్లగా పైకి సాగి ఆప్యాయంగా జుట్టును దువ్వసాగింది. ''అంటే ఈ మధ్యకాలంలో మేడమ్‌గారితో

A జోక్స్

ఇలాగే...

ఓ అమ్మాయిని ఓ డిస్పెన్సరీకి తీసుకొచ్చాడు ముసలాయన. 'సంగతేమిటి?' అడిగాడు డ్యాక్టరు. ''అమ్మాయికి ఆరోగ్యం బావుండడం లేదు'' అతని మాట పూర్తి కాకుండానే ఆ అమ్మాయిని కర్టెన్ వెనకకు తీసుకెళ్ళి టేబుల్ మీద పడుకోమన్నాడు డ్యాక్టరు. అమ్మాయి సిగ్గుపడింది. ''ఫర్లేదమ్మా...పడుకో...'' అన్నాడు డ్యాక్టరు. మళ్ళీ సిగ్గుపడింది అమ్మాయి. ''అనారోగ్యం ఎలా వచ్చింది?'' అడిగాడు డ్యాక్టరు స్టెతస్కోప్ తీస్తూ. ''ఇలాగేనండీ'' అందా అమ్మాయి సిగ్గుపడుతూ.

-కె.శ్రీనివాస్ (చెన్నూర్)

★★

రికార్డు

వసంతలక్ష్మిని అడిగాడు విలేఖరి- ''మీ భర్త విటకవలితో యాభై కేజీల రాయిని పైకి లేపి రికార్డు సృష్టించారు కదా! ఆయన భార్యగా మీ ఫీలింగ్స్ ఏమిటి?'' ''ఆయన లేవగలిగింది అదొక్కటే...హు...'' దీర్ఘంగా నిట్టూరుస్తూ చెప్పింది వసంతలక్ష్మి.

-సూదా శివరామకృష్ణ (తెనాలి)

గొడవలొచ్చాయా?''

''లేదు....'' అతడు ఆమెను మరింత గట్టిగా హత్తుకున్నాడు.

''మరి కోల్పోతున్న సుఖం ఏమిటి?''

అతడు గొణిగినట్టుగా అన్నాడు. ''నేనేమో పగలంతా, నా సొంత క్లినిక్‌లో, ఆమేమో రాత్రంతా గవర్నమెంట్ హాస్పిటల్‌లో...ఇద్దరిమధ్యా ఉద్యోగాల వల్ల ఏర్పడిన దూరం సుఖాన్ని దూరం చేస్తోంది.

ఈసారి ఆమె ఆప్యాయంగా అతడి మెడ చుట్టూ చేతులు పోనించి, తలను తన ఉదరభాగానికేసి హత్తుకుంది. అయితే ఆవేశంతో కాదు ఆప్యాయంగా!

''మరి డాక్టర్! మీ ఆదూరం తగ్గించే ప్రయత్నం చేయొచ్చుగా''

''ఆమెకు డబ్బు పిచ్చి. ఆ గవర్నమెంట్ జాబ్ మానేయమని ఎన్నోసార్లు చెప్పాను. వింటేనా?!''

''మీరు అది డబ్బు పిచ్చి అని ఎందుకనుకోవాలి? జాబ్ సాటిస్‌ఫాక్షన్. తను ఎంతోకాలం కష్టపడి చదివిన చదువు వృధా కాకూడదన్న ఆశ అని. ఎందుకనుకోకూడదూ?''

ఆమె జఘన భాగం మీద కదలాడుతుండిన చేతులు కదలడం మానేసాయి. అతడు జవాబు చెప్పలేకపోయాడు. ఆమే కంటిన్యూ చేసింది.

''డాక్టర్ ఒకవేళ అది డబ్బు పిచ్చే కావచ్చు. కాని అలా సంపాదించడం ఎందుకోసం? జీవిత పోరాటంలో మన సాధనాన్ని మరింతా పదిలపరుచుకునేందుకు. రేపటి గురించిన ఆలోచన, బిడ్డల భవిష్యత్తు గురించిన ఆందోళన ఉండకుండా చేసుకునేందుకు. అలాగ ఆ విషయాన్ని మీరెందుకు అర్థం చేసుకోరూ..?''

అతడి చేతులు నీరసంగా వాలిపోయాయి. రజని అతడి కుర్చీ పక్కనే మోకాళ్ళ మీద కూర్చుంది''....ఇదిగో నా భర్త కూడా నైట్ డ్యూటీకి నేను ఇంటికెళ్ళేసరికి ఫ్యాక్టరీకి వెళ్ళిపోయి ఉంటాడు. ఆయనకు ఫ్యాక్టరీలో నైట్ డ్యూటీ, నాకేమో పగలంతా క్లినిక్‌లో నర్స్ డ్యూటీ..మీ ప్రాబ్లమే నాది కూడా! సరే సరియైన సుఖాన్ని జీవితభాగస్వామి నుండి పొందలేకపోతున్నామని అవకాశాన్ని ఇలా వాడుకుని తనువుని తృప్తి పరచడం మొదలుపెడితే...తనువు తృప్తి పడుతుంది. కానీ మనసు మాత్రం తప్పు చేసానన్న ఫీలింగ్‌తో అనుక్షణం బాధపడుతూ ఉంటుంది. అయినా సుఖానికి దూరమవుతున్నానన్న ఫీలింగ్‌తో, అవకాశాన్ని ఇలా ఇతరులతో పంచుకోవడం మొదలుపెడితే దాని పర్యవసానం ఏమిటీ?...నాకు ఈ రాత్రి అవకాశం దొరికినట్టే నైట్ డ్యూటీలోని నా భర్తకూ ఏ ఆడదో అవకాశం ఇవ్వొచ్చుకదా!...''

**అతడు చప్పున ఆమె నడుము చుట్టూ చేతులు వేసాడు. మొదట ఆమె ఆసరా కోసం అలా వేసాడేమో అనుకుంది. అయితే ఆ చేతులు నడుము చుట్టూ ఆగిపోకుండా జఘన భాగం మీదకి జారి అచోట ఆరాటంగా కదులుతుంటే— అప్పుడర్థమయింది ఆమెకు. చప్పున అతడి నుండి దూరంగా జరిగే ప్రయత్నం చేస్తూ "డాక్టర్! ఏమిటి...ఏమిటిది?" అంది**

ఎవరో కొరడా తీసుకుని వీపున ఛళ్ళున చరిచినట్టు ఫీలయ్యాడు అతడు. ''నిజమే కదా! ఈకోణంలోంచి నేనెందుకు ఆలోచించలేకపోయాను. నేను కోల్పోతున్నట్టే- మాలతికీ ఈ సుఖం దక్కడం లేదు. నాకు రజనీ దొరికినట్టే, నైట్ డ్యూటీలోని మాలతికి మరో మగాడు తారసపడకపోతాడా?!..''

అతడు చప్పున పైకి లేచాడు ''థాంక్స్ రజనీ'' అన్నాడు.

ఆమె సంతృప్తిగా నవ్వింది.

డాక్టర్ వంశీకృష్ణ బయటకు నడిచాడు.

★★★

రెండు రోజుల తర్వాత-

క్లినిక్‌లోని ఫోన్ మోగితే రిసీవర్ చేతిలోనికి తీసుకుంది రజనీ!

''డాక్టరుగారు బెంగుళూరు వెళ్ళారు'' అవతలి వ్యక్తి ఎవరో తెలుసుకున్నాక చెప్పాలనుకుంటుండగా- అవతలి వైపు గొంతు విని ఆశ్చర్యపోయింది.

''హలో డాక్టర్! మీరా...హైదరాబాదు వచ్చేసారా?''

''లేదు రజనీ! బెంగుళూరు నుంచే మాట్లాడుతున్నాను''

''బెంగుళూరు నుంచా!?'' ఆశ్చర్యపోయిందామె. అంతదూరం నుండి తనకు అతడు ఎందుకు ఫోన్ చేసాడో అర్థం కాలేదు.

''విషయం ఏమిటి డాక్టర్?''

''నీకు థాంక్స్ చెప్పాలనిపించింది రజనీ''

''నాకు థాంక్స్'' ఆమె మరింతా విస్మయానికి లోనయింది.

''అవును రజనీ!...నువ్వు చేసిన మేలు ఈ జన్మలో మరచిపోలేను...ఎందుకో తెలుసా?...మాలతి చేత వారం రోజులు శెలవు పెట్టించి, బెంగుళూరు తీసుకువచ్చాకే నాకూ తెలిసింది. నాలాంటి అసంతృప్తినే తనకూ ఉంది. '' అద్భుతమయిన సుఖాన్ని పొంది ఎంతకాలమయిందండీ'' అంది. ఆ అద్భుత సుఖాన్ని అనుభవిస్తూ, అప్పుడు నేను అదే ప్రశ్న వేశాను. ''డబ్బు సంపాదనలో పడి మనం ఈ సుఖాన్ని దూరం చేసుకోవడం అవసరమా?'' అని. అదిగో ఆమె నువ్వు చెప్పిన సమాధానమే చెప్పింది. రేపటి గురించి ఆలోచన, బిడ్డల భవిష్యత్తు గురించి ఆందోళన ఉన్నప్పుడు డబ్బు సంపాదించక తప్పదన్నది. నేనూ ఆలోచించాను. ''నిజమే! స్పీడ్ ప్రపంచంలో అనిశ్చిత వాతావరణంలో డబ్బు అవసరం చాలా ఉంది. అలా అని వయసుతో ముడివడిన ఆ అద్భుత సుఖాన్ని దూరం చేసుకోలేం. మరి ఈ రెండింటినీ సమన్వయ పరచడం ఎలా?....అప్పుడే నాకు తోచింది. జీవితంలో ప్రతి కొంతకాలానికి 'ఇంతకాలం' మన కోసం పూర్తిగా మనకోసం కేటాయించుకోవాలి. ఆనందాన్ని అన్వేషిస్తూ, అపురూప సుఖాన్ని అంది పుచ్చుకోవడం కోసం రొటీన్ లైఫ్‌కి దూరంగా...సుదూరంగా సాగిపోవాలి...'' అంతా చెప్పాక అతడు అడిగాడు ''ఎలా ఉంది? రజని నా ఆలోచన?''

''ఎక్సలెంట్ డాక్టర్!''

అతడు వెంటనే చెప్పాడు. ''రజనీ! జీవితం నిస్సారమయిపోతుందని నిస్పృహపడుతున్న క్షణంలో నాకు ఒక జీవిత సత్యాన్ని చెప్పి కోల్పోతున్న ఆనందాన్ని తిరిగి పొందేలా చేయగలిగావు. అందుకు నీకు కృతజ్ఞతగా ఒక సహాయం చేద్దామనుకుంటున్నాను.''

''చెప్పండి డాక్టర్!''

''నేను హైదరాబాద్‌కి తిరిగి వచ్చాక మీ వారికి ఆ ఫ్యాక్టరీలో నైట్ ఉద్యోగం కాకుండా, డే డ్యూటీ ఉండే మరో ఉద్యోగం ఇప్పిస్తాను''

''అలాగే''

అవతలి వైపు ఫోన్ పెట్టేశాక. ఆమె ఫోన్ పెట్టేసింది నిర్లిప్తంగా.

ఆ రాత్రి పొద్దుపోయాక ఇంటికెళ్ళేసరికి, 'అతడు' ఇంట్లోలేడు. ఆ వేళప్పుడు తన భర్త ఎక్కడికి వెళ్ళి ఉంటాడో ఆమెకు తెలుసు.

పగలంతా ఫ్యాక్టరీలో పనిచేసే తన భర్త రాత్రివేళ అందమైన భార్య అందుబాటులో ఉన్నా వ్యభిచార గృహాలకు వెళుతూ ఉంటాడు.

వంశీకృష్ణకు, మాలతికి మధ్య కమ్యూనికేషన్ గ్యాప్‌తో ఏర్పడిన దూరం తగ్గించుకోవడం చాలా సులభం. కానీ బలహీనతతో ఏర్పడే ఇలాంటి దూరం తగ్గించుకోవడం ఎవ్వరి తరమూ కాదు. మనసులోనే అనుకుందామె.

-అయితే ఒక చిన్న అబద్ధంతో 'ఆత్మవంచనతో' మరోకాపురం చక్కదిద్దానన్న సంతృప్తి మాత్రం ఆమెకు మిగిలిపోయింది.

★